నిరాహార దీక్షలో ఆర్టీజన్ కార్మికులు

ఆర్టీజన్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు షురూ

జనగామ చౌరస్తా, జనవరి 20 : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టీజన్ కార్మికులను వారి విద్యార్హతలనుబట్టి ఉద్యోగ మార్పిడి (కన్వర్షన్) చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ సూపరింటెండెంట్ కార్యాలయంలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాచర్ల కుమారస్వామి దీక్షలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20 వేల మంది ఆర్టీజన్ కార్మికులను సంస్థలో వెంటనే కన్వర్షన్ చేయాలని కోరారు. రెగ్యులరైజ్ చేయడం వల్ల సంస్థకు ఆర్థిక ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ జేఏసీ జిల్లా చైర్మన్ మాట్ల ప్రభాకర్, కన్వీనర్ జక్కుల యాకూబ్, బాల్నె సురేశ్, కొంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ మాస్టర్ ప్లాన్‌కు డ్రోన్ సర్వే : కలెక్టర్

జనగామ చౌరస్తా, జనవరి 20 : జనగామ మున్సిపాలిటీకి కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి డ్రోన్ ఏరియల్ సర్వేను సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. ధర్మకంచ మినీ స్టేడియంలో డ్రోన్ సర్వే కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో భాగంగా నూతన మాస్టర్ ప్లాన్ తయారీ కోసం జనగామ మున్సిపాలిటీని ఎంపిక చేసినట్లు తెలిపారు. పట్టణానికి సంబంధించిన సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించడానికి డ్రోన్ కెమెరాలతో పాటు అధునాతన సాంకేతికతతో సమాచారాన్ని సేకరించి, స్పష్టమైన దృశ్యమాధ్యమ డాక్యుమెంటేషన్‌తో బేస్ మ్యాప్‌లు సిద్ధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ నూతన కార్యవర్గంతో నాయకులు

బీఆర్ఎస్ లింగంపల్లి గ్రామ కార్యవర్గం ఎన్నిక

బచ్చన్నపేట, జనవరి 20 : మండలంలోని లింగంపల్లిలో బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మద్దికుంట రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా జంగా నరేశ్, ప్రధాన కార్యదర్శిగా బాల్‌రెడ్డి, కోశాధికారిగా బాల కనకయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్‌పర్సన్ మద్దికుంట రాధ, మాజీ సర్పంచ్ కుందెన మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ భాస్కర్, నాయకులు ముత్యంరెడ్డి, భిక్షపతి, శ్రీశైలం, ఐలయ్య, శ్రీనివాస్, బొడ్డు కిష్టయ్య, మొద్దు కిష్టయ్య, బొడ్డు నవీన్, యాదగిరి, మహేశ్, శ్రీధర్, సంతోష్, నర్సింహులు, సత్యవర్ధన్, యాదగిరి, కుందెన బాలరాజు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు జనగామకు వెళ్లి ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎమ్మార్పీఎస్ కళ్లెం గ్రామ అధ్యక్షుడిగా కన్నయ్య

లింగాలఘనపురం, జనవరి 20 : మండలంలోని కళ్లెంలో సోమవారం ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడిగా కన్నయ్య, ఉపాధ్యక్షులుగా రవి, విజయ్, ప్రధాన కార్యదర్శిగా మబ్బు నగేశ్, కోశాధికారిగా కార్తీక్, సలహాదారులుగా ఆదాం, రమేశ్, కరుణాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పీ రాజశేఖర్, మండల అధ్యక్షుడు గండి సురేశ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫొటో ముద్రణకు కేంద్ర ఆర్థిక మంత్రి లేఖ

జనగామ చౌరస్తా, జనవరి 20 : కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ కరెన్సీపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటో ముద్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్థిక వ్యవహారాల శాఖ సెక్రెటరీలు సుబోద్ కుమార్, అరుణ్ కుమార్‌కు లేఖ రాసినట్లు కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. పరశురామ్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌ను ఇటీవల తాము కలిసి వినతిపత్రం సమర్పించామని గుర్తు చేశారు. ఫిబ్రవరిలో జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా సాధన సమితి ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో 'ధూం ధాం' నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555

NTW-326584

WANTED

★MEDICAL SHOP STAFF (Exp.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB Technicians (Exp.), OT-Technicians (Exp.) Required for Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. Cont: Time 12 to 2 PM.

NTW-467

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 20 : మండలంలోని తాటికొండకు చెందిన మారపాక గట్టయ్య, బుస్స కృష్ణమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలను మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని సుధీర్ రెడ్డి అందించారు. కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, మార్క శ్రీనివాస్, శ్రీధర్, శ్రీను, ఎల్లస్వామి, యాదగిరి, సంపత్, నగేశ్, తాటికొండ సంపత్, బలిజ రాజు తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణ జరపాలి

జనగామ చౌరస్తా, జనవరి 20 : రఘునాథపల్లికి చెందిన కిసాన్ మహిళా వ్యవసాయ ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం లిమిటెడ్‌లో రూ.27.94 లక్షలకు సంబంధించి జరిగిన ఆర్థిక అవకతవకలపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని పలువురు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు సంబంధిత మహిళా పొదుపు సంఘం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ 2019 ఆగస్టు 8వ తేదీ నుంచి కిసాన్ మహిళా పొదుపు సంఘంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎం లక్ష్మి, జీ వెన్నెల, డీ కృపారాణి, ఎండీ రేష్మా, టీ స్వప్న, కే రమ్యశ్రీ, ఏ సుప్రియ, ఎస్ ఉమ, ఎం విజయశాంతి, ఎస్ రాణి పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు

- అవసరమైతే గ్రామసభల్లో దరఖాస్తు చేయొచ్చు
- కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జనవరి 20 : అర్హులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం జనగామ పట్టణంలోని 19వ వార్డులో చేపట్టిన ఆహార భద్రత (రేషన్ కార్డు) సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. సర్వే జాబితాలో పేర్లు వచ్చిన ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకున్నారు. షేక్‌రిజ్వాన్ బాషా మాట్లాడుతూ సర్వే జాబితా ఆధారంగా సేకరించిన వివరాల్లో తప్పులు లేకుండా నిర్ణీత ఫార్మాట్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో జరిగే వార్డు సభలు అనువైన ప్రదేశాల్లో నిర్వహించాలని కోరారు. ఫ్లెక్సీ బ్యానర్‌తో పాటు ఇతర వసతులు వార్డు సభ జరిగే చోట కల్పించాలని సూచించారు. వార్డు సభలో లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ప్రదర్శించి ప్రజలందరితో చర్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రామ/వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలి

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు జిల్లాలోని 283 గ్రామ పంచాయతీలతో పాటు జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో గ్రామ/వార్డు సభలు నిర్వహించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ మీటింగ్ ద్వారా ప్రభుత్వ పథకాల అమలుపై అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీన (రిపబ్లిక్ డే) రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలుకు శ్రీకారం చుడుతుందన్నారు. మంగళవారం నుంచి జిల్లావ్యాప్తంగా గ్రామ/వార్డు సభలు నిర్వహిస్తామన్నారు. సభలు నిర్వహించే చోట ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో మాధురీ షా, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న పాల్గొన్నారు.

సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్

బచ్చన్నపేట/నర్మెట/జఫర్‌గఢ్, జనవరి 20 : సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం మండలంలోని కొడవటూరులో నిర్వహించిన సర్వేను సోమవారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పరిశీలించారు. రైతుభరోసా, రేషన్‌కార్డుల మంజూరు కోసం లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. రేషన్‌కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి రేషన్‌కార్డుల మంజూరుపై పరిశీలిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాశ్ రావు, పంచాయతీ కార్యదర్శి బృంగి రూపాచైతన్య పాల్గొన్నారు. నర్మెట మండల కేంద్రంతోపాటు అమ్మాపురంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఇటుకబట్టీలు నిర్వహించే స్థలాలను నాలాకన్వర్షన్ చేయించాలని తహసీల్దార్‌కు సూచించారు. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను పరిశీలించి నమోదు చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ కేవీ రామానుజాచారి, ఎంపీడీవో అరవింద్, ఏఈవో కన్నయ్య ఉన్నారు. సర్కారు చేపట్టిన సర్వే జఫర్‌గఢ్ మండలంలో ముగిసింది. ఈ నేపథ్యంలో సాగరం, దుర్గానాయక్ తండా, ఏబీతండా, రఘునాథపల్లి గ్రామాల్లో సర్వే నిర్వహించారు. సాగరంలో వ్యవసాయ యోగ్యంలేని భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ శంకరయ్య, ఏవో కర్ణాకర్‌రెడ్డి, ఆర్ఐ అనిల్ బాబు, ఏఈవో ప్రశాంత్ పాల్గొన్నారు.

నేడు కొన్నెలో ఎమ్మెల్యే పల్లా పర్యటన

బచ్చన్నపేట, జనవరి 20 : మండలంలోని కొన్నె గ్రామానికి మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు కోడూరి శివకుమార్‌గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలను ప్రజల సహకారంతో చేపడుతున్నామని అన్నారు. పేదలకు తనవంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామంలో సుమారు వెయ్యి వాటర్ క్యాన్లు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని శివకుమార్‌గౌడ్ చెప్పారు. వీటిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఉదయం 9 గంటలకు పంపిణీ చేస్తామని, పార్టీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

కల్లు గీతకార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గీత కార్మికులు

జనగామ చౌరస్తా, జనవరి 20 : కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట గీతకార్మికులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నె వెంకటమల్లయ్య మాట్లాడుతూ గీత వృత్తిపై ఆధారపడి జిల్లాలో 28 వేల కుటుంబాలు జీవిస్తున్నాయని తెలిపారు. గీతకార్మికులు ప్రమాదాలకు గురికాకుండా కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ కిట్లను జిల్లాలో కేవలం 600 మందికి మాత్రమే ఇచ్చారని తెలిపారు. మిగతవారికి కూడా ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, నాగన్న, శ్రీనివాస్, వెంకటేశ్, మహేందర్, కొం డయ్య, రాజు, రమేశ్, ప్రవీణ్, శంకరయ్య, అయోధ్య, ఆంజనేయులు, వెంకటయ్య, బలరాములు, యాదగిరి, శ్రీనివాస్, వీరస్వామి, విష్ణు, సోమయ్య, అంజయ్య, శోభ, లలిత, మౌనిక, యాదలక్ష్మి పాల్గొన్నారు.

జానపద కళలను అందరూ ఆదరించాలి : ఎమ్మెల్యే

చినమడూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

దేవరుప్పుల, జనవరి 20: జానపద కళలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని చినమడూరులో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సోమేశ్వర యక్షగాన కళా సమితి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం రాత్రి నిర్వహించారు. కళా సమితి నిర్వాహకుడు గడ్డం సోమరాజ్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడారు. తన నియోజకవర్గంలోని అప్పిరెడ్డిపల్లి నుంచి చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కళాకారులకు ప్రాధాన్యమిస్తామన్నారు. అనంతరం గడ్డం సమ్మయ్యతో పాటు కళాకారులు గడ్డం శేషాద్రి, శ్రీపతి, కృష్ణ, గడ్డం స్పందన, చంద్రమౌళి, సోమరాజ్‌ను ఆమె సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల శ్రీరాం, సోమశేఖర్‌రెడ్డి, వంగ దశరథ, నరేశ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జనగామరూరల్, జనవరి 20 : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జనగామ కోర్టు జడ్జి విక్రమ్ అన్నారు. సోమవారం మండలంలోని శామీర్‌పేటలోని కోమటిరెడ్డి సుశీలమ్మ, రుద్రమదేవి ఓల్డ్‌ఏజ్ హోంను ఆయన సందర్శించి మాట్లాడారు. మీ అనుభవాన్ని ప్రతి ఒక్కరికీ పంచాలని ఆయన వృద్ధులకు సూచించారు. న్యాయపరమైన సమస్యలుంటే జిల్లా న్యాయసేవా సంస్థ అధికారికి రాతపూర్వకంగా పంపించాలన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ రవీంద్ర, పారా లీగల్ వలంటీర్స్ శేఖర్, భీమయ్య పాల్గొన్నారు.

నెల్లుట్లలో విద్యార్థి ఆత్మహత్య

లింగాలఘనపురం, జనవరి 20 : మండలంలోని నెల్లుట్లలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి దీకొండ లక్ష్మణ్(13) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లుట్లకు చెందిన రేణుక, సత్తయ్య దంపతులు సోమవారం వ్యవసాయ పనులకు వెళ్లగా వీరి కుమారుడు లక్ష్మణ్ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కారణాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

పశువైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి

పశువులకు చికిత్స అందిస్తున్న పశు వైద్యాధికారులు

జఫర్‌గఢ్, జనవరి 20 : పశువైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని వైద్యాధికారులు కోరారు. మండలంలోని ఒబులాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరాన్ని సోమవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మండల పశు వైద్యాధికారి రజిత, ఉప్పుగల్లు పశు వైద్యాధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు పుడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో వీఏకే మంజుల, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాజేశ్వర్‌రావు, గోపాల మిత్రలు గుజ్జిరి రాజు, చిలువేరు నగేశ్, కత్తుల లచ్చయ్య, నుదగోని గోపాల్, దివ్య పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

చాగల్ హైస్కూల్‌లో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

జనగామ చౌరస్తా/స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/లింగాలఘనపురం/చిల్పూరు, జనవరి 20 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కే రాములుపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీ చంద్రశేఖర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం జనగామలోని ధర్మకంచ జడ్పీహైస్కూల్లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ తరగతి గదిలో అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థికి తుక్కుగూడ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రాములు కాలు తగిలిందన్న కారణంతో కొందరు వ్యక్తులు భక్తుల ముసుగులో అసాంఘిక శక్తులుగా మారి హెచ్ఎంపై దాడిచేసి విద్యార్థి కాళ్లు మొక్కించి అవమానించారని తెలిపారు. మరోవైపు స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్ హైస్కూల్‌లో నిర్వహించిన నిరసనలో ఉపాధ్యాయులు కె. రంజిత్ కుమార్, వెంకటేశ్వర్లు, సోమరాజు, రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్, శ్రీనివాస్, ప్రకాశం పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం హిమ్మత్‌నగర్ హైస్కూల్‌లో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, భూక్యా వంశీ కృష్ణ, ఉపాధ్యాయులు కడారి వసంత, గాదె వెంకటస్వామి, పోరిక మం జుల నిరసన తెలిపారు. లింగాలఘనపురం మండలం కళ్లెం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. చిల్పూరులో ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజా విక్రమ్‌దేవ్, జయేందర్‌రెడ్డి, జు బేద, పావని, భవాని, యాదగిరి గోపాలకృష్ణ, దుర్గా నిరసన తెలిపారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, జనవరి 20 : జిల్లాలోని శామీర్‌పేట (జనగామ), నమిలిగొండ (స్టేషన్ ఘన్‌పూర్) మైనార్టీ గురుకుల బాలబాలికల పాఠశాల/కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో 5, 8వ తరగతితో పాటు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి బీ రవీందర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మైనార్టీ కోటాలో ఫస్ట్ కం ఫస్ట్ బేసిస్ అడ్మిషన్, నాన్ మైనార్టీ కోటాలో లక్కీ డిప్ ద్వారా సీట్లను భర్తీ చేస్తామన్నారు. ఆసక్తిగల విద్యార్థులకు సంబంధించి వారి తల్లిదండ్రులు ఫిబ్రవరి 28వ తేదీలోపు tmreis.telangana.gov.in ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేయించాలని రవీందర్ సూచించారు.

నేటి నుంచి ప్రజాపాలన గ్రామసభలు

బచ్చన్నపేట, జనవరి 20 : సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 21న ఆలింపూర్, తమ్మడపల్లి, బసిరెడ్డిపల్లి, ఇటికాలపల్లి, సాల్వాపూర్ నాగిరెడ్డిపల్లి, నారాయణపూర్, 22న కట్కూర్, బచ్చన్నపేట, కేశిరెడ్డిపల్లి, కొన్నె, లింగంపల్లి, పడమటికేశ్వాపూర్, పోచన్నపేట, 23న బండనాగారం, చిన్నరామన్‌చర్ల, కొడవటూరు, రామచంద్రాపూర్, మన్‌సాన్‌పల్లి, గంగాపూర్, బోనకొల్లూరు, 24న లక్ష్మాపూర్, దబ్బగుంటపల్లి, నక్కవానిగూడెం, వీఎస్సార్ నగర్, గోపాల్‌నగర్‌లో గ్రామసభలు నిర్వహిస్తామని మల్లికార్జున్ వెల్లడించారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : ప్రజాపాలన గ్రామసభల వివరాలను ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి తెలిపారు. 21న అంకుషాపూర్, జాల్‌బాయి తండా, అబ్దుల్‌నాగారం, అక్కరాజుపల్లి, 22న బొంతగట్టునాగారం, కొత్తతండా, మరియపురం, భోజ్యాతండా, 23న బొత్తలపర్రె, మాన్‌సింగ్‌తండా, నర్సాపూర్, పోతా రం, 24న తరిగొప్పుల, వాచ్చతండా, సోలీపూర్‌లో గ్రామసభలు ఉంటాయి.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నెల 21న దేవరుప్పుల, ధర్మాపురం, కడవెండి, మాధాపురం, నీర్మాల, చినమడూరు, 22న కామారెడ్డిగూడెం, సీత్యాతండా, సీతారాంపురం, కోలుకొండ, పడమటి తండా, రామరాజుపల్లి, బంజర, అప్పిరెడ్డిపల్లి, రాంభోజీగూడెం, 23న గొల్లపల్లి, లకావత్ తండా, చిప్పరాళ్లబండ తండా, రాంచంద్రాపురం, దేవునిగుట్ట తండా, సింగరాజుపల్లి, ధర్మగడ్డ తండా, ధరావత్ తండా,నల్లకుంట తండా, 24న మన్‌పహాడ్, లక్ష్మణ్ తండా, పడమటి తండా(డీ), పొట్టిగుట్ట తండా, చౌడూరు, లకావత్ తండా(తూర్పు) దుబ్బ తండా, పెదమడూరులో సభలు ఉంటాయన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : గ్రామ సభల వివరాలను ఎంపీడీవో ఆవుల రాములు తెలిపారు. ఈ నెల 21న కొండాపురం, తీగారం లక్ష్మీ నారాయణపురం, అయ్యంగారిపల్లి, పెద్ద తండా(బీ), తొర్రూరు, బీక్యానాయక్ తండా, నారబోయినగూడెం, మైలారం, 22న దర్దేపల్లి, సిరిసన్నగూడెం, నర్సింగపురం తండా, బమ్మెర, మంచుప్పుల, తిరుమలగిరి, మల్లంపల్లి, విస్నూరు. 23న పాలకుర్తి, గూడూరు, హరిజన కాల నీ, గోపాలపురం, ముత్తారం, శాతాపురం, వావిలాల, చీమలబాయి తండా, 24న టీఎస్‌కే తండా, పెద్ద తండా(కే), కిష్టపురం తండా, రాఘవపురం, కోతులబాద్, హట్యాతండా, చెన్నూరులో సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : గ్రామ సభల వివరాలను ఎంపీడీవో సుమన్ తెలిపారు. 21న కూనూరు, అలియాబాద్, ఒబులాపూర్, ముగ్ధంతండా, తీగారం, తమ్మడపల్లి(ఐ), జపర్‌గఢ్, 22న రఘునాథపల్లి, తమ్మడపల్లి(జీ), సూరారం, తిమ్మంపేట, లక్ష్మీనాయక్‌తండా, తిమ్మాపూర్, హిమ్మత్‌నగర్, 23న కోనాయిచలం, దుర్గానాయక్‌తండా, తిడుగు, శాపల్లి, ఉప్పుగల్లు, సాగరం, ఏబీతండా, రేగడితండాలో సభలు నిర్వహిస్తారు.

యాదయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టగల్ల యాదయ్య సేవలు మరువలేనివి

లింగాలఘ